ప్రత్యేక వ్యాసం

# కృష్ణానదీ జలాలు

- కె.బాలగోపాల్

## కొట్లాడవలసింది ఎవరితో, కొట్లాడుతున్నది ఎవరితో?

తెలంగాణ నాయకులు, రాయలసీమ నాయకులు ఒకరినొకరు తిట్టుకోవడం ద్వారా కృష్ణానదీ జలాల సమస్య మరొక సారి పత్రికలకు ఎక్కింది.

వీళ్లిద్దరూ కలిసి సర్కార్ జిల్లాలు ఈ రెండు ప్రాంతాలకు కృష్ణానదీ జలాల విషయంలో చేసిన అన్యాయాన్ని విమర్శించే రోజు ఎప్పుడు వస్తుందోగానీ, ఈ లోపల ఈ రూపంలో కృష్ణానదీ జలాల సమస్య చర్చకొచ్చింది. ఏవిధంగా వస్తేనేం, చర్చకు రావడం సంతోషించదగ్గ విషయమని ఒప్పుకొని సంతృప్తి చెందుదాం.

రాయలసీమ నాయకులకు నోరెక్కువ కాబట్టి, అల్లరి చేసే అలవాటెక్కువ కాబట్టి సర్కార్ జిల్లాలు తీసుకుపోగా మిగిలిన కొంచెం నీళ్ల రాయలసీమ వాసులే కొట్టేస్తారేమోనని తెలంగాణ వారి భయం. తెలంగాణ పెద్దప్రాంతం కాబట్టి, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ బలాన్ని చూపించి తెలంగాణ వాసులు ఆ నీటిని తామే తీసుకుంటారని రాయలసీమ వాసుల భయం.

ఇద్దరూ కొట్లాడుకుంటున్నది మన రాష్ట్రానికి ప్రాజెక్టులు కట్టుకునే, హక్కులు లేని మిగులు జలాల గురించేననీ, నికర హక్కులున్న జలాలలో పెద్ద వాటా సర్కార్ జిల్లాలు తీసేసుకున్నాయనీ ఈ కొట్లాట పేపర్లో చదివిన వారెవ్వరికీ అర్థం అయి ఉండదు.

వీళ్లిద్దరూ తమలో తాము కొట్లాడుకోకపోతే కర్నాటకను తిడుతుంటారు. ఆ తిట్లల్లో కూడ 'క్యూ' బెజవాడ నుండే వస్తుంది. బచావత్ అవార్డు కర్నాటకకు ఇచ్చిన కృష్ణా జలాల వాటాను వాడుకోవడంలో ఆ రాష్ట్రం చాలా ఆలస్యం చేసింది. ఇప్పుడు కొంత కాలంగా మేల్కొని త్వరత్వరగా వాడుకుంటూ ఉంది. అంతవరకు వాళ్లు వాడుకోక పోవడం వల్ల ఆ నీళ్లు కిందికి వచ్చి మన నీళ్లయ్యాయి. మనం (అంటే కృష్ణానది మీద ప్రాజెక్టులున్న ప్రాంతాల వాళ్లు) అదనంగా అనుభవించగలిగాం. ఇప్పుడు ఫ్రీగా వచ్చిన ఆ నీళ్లు పోతున్నాయని గొడవ పెట్టడం ఏం సబబు?

ఆల్మట్టి గురించి మన వాళ్లు గొడవ చేసినప్పుడు కర్నాటక ఈ జవాబే చెప్పింది. సుప్రీంకోర్టు ఈ జవాబును సమర్థించింది. ఇప్పుడు అప్పర్ తుంగ గురించి మన వాళ్లు అదే విధంగా గొడవ చేస్తున్నారు. కానీ అప్పర్ తుంగ నీళ్లు కూడ కర్నాటక వాటా లోనివే అని తుంగభద్ర బోర్డు సెక్రెటరీ అంటున్నారు. అదే నిజమైతే ఈ గొడవ కూడ అర్థరహితమైనదే.

కర్నాటకను తిట్టేటప్పుడు కోస్తా జిల్లాల నాయకులు ప్రయోగించే అతిశయోక్తులను విమర్శించడం కూడ తెలంగాణ, రాయలసీమ నాయకులు తమ కర్తవ్యంగా భావించడం లేదు. కృష్ణా డెల్టా బీడు పడుతుందనీ, అవని గడ్డలో బ్రహ్మజెముళ్లు మొలుస్తాయనీ కోస్తా జిల్లాల నాయకులు అంటుంటే దేవరకొండ గురించీ పత్తికొండ గురించీ ఎన్నడూ ఒక్క బొట్టు కన్నీరు కార్చని వారికి అవనిగడ్డ గురించి సానుభూతి కోరుకునే హక్కు ఏముందని ఒక్కరూ అడగడం లేదు. కోస్తా జిల్లాల హిపోక్రసీ నుండి తమను తాము వేరు చేసుకునే ప్రయత్నం ఏ మాత్రం చేయకుండ తెలంగాణ, రాయలసీమ నాయకులు కర్నాటకను తిట్టడంలో వారితో గొంతు కలుపుతున్నారు.

కృష్ణానదీ జలాలు మన రాష్ట్రంలో అసమానంగా పంపిణీ కావడం తెలంగాణ, రాయలసీమల అసలు సమస్య అన్న స్పృహ ఈ నాయకులకు ఎప్పుడొస్తుందో? మిగులు జలాలలో వాటా కోసం తమ మధ్య తాము కొట్లాడు కోవడం కాదు, అసలు జలాలలో తగు వాటా కోసం కొట్లాడడం తమ ఉమ్మడి కర్తవ్యం అన్న స్పృహ ఎప్పుడు వస్తుందో? రాయలసీమ నాయకులు ఈ ప్రతిపాదన ఆచరణ సాధ్యంకాదని కొట్టిపారేస్తున్నారు. తెలంగాణ నాయకులు రాయలసీమను ఆంధ్ర నుండి వేరు చేసి చూడడం ఇప్పటికీ నేర్చుకోలేదు. రెండింటినీ కలిపేసి 'ఆంధ్ర' అంటూ ఆ 'ఆంధ్ర' నుండి తెలంగాణ వేరయిపోతే, కృష్ణానది ప్రధానంగా ప్రవహించేది తెలంగాణలో కాబట్టి దానిని ఆసరా చేసుకొని ఆ నదీ జలాలలో అధికవాటా తీసుకోవచ్చునని భావిస్తున్నారు. అందువల్ల ఈ లోపల రాయలసీమను ఆంధ్ర నుండి వేరుగా గుర్తించి, వారితో కూడ కృష్ణ నీళ్లు పంచుకునే ప్రాతిపదిక మీద ఇద్దరూ కలిసి ఆంధ్ర ప్రాంతం మీద పోరాడడం అనవసరం అనుకుంటున్నారు.

కృష్ణానది ప్రధానంగా ప్రవహించేది తెలంగాణలోనే అయినా దాని ముఖ్య ఉపనది అయిన తుంగభద్ర మన రాష్ట్రంలో ప్రధానంగా ప్రవహించేది రాయలసీమలో. (అయితే కృష్ణకు కర్నూలులో కొంత పరీవాహక ప్రాంతం, తుంగభద్రకు మహబూబ్‌నగర్‌లో కొంత పరివాహక ప్రాంతం, ఉన్నాయి.) నది నీటిలో ఉపనది నీటిని వేరుచేయడం అసాధ్యం కాబట్టి జలవనరుల చర్చలో ఒక నదిని గురించి మాట్లాడుతున్నామంటే దాని ఉపనదులను కలిపి మాట్లాడుతున్నామని అర్థం. కాబట్టి కృష్ణానది తెలంగాణ, రాయలసీమలు రెండింటికీ చెందినది. నిజానికి తుంగ, భద్ర, కృష్ణను కలిసే చోట కృష్ణ నుండి వచ్చి కలిసే నీటి కంటే తుంగభద్ర నుండి వచ్చి కలిసే నీరే ఎక్కువని ఒక అంచనా (అయితే ఇది ఎంత ఖచ్చితమైన నిర్ధారణో చెప్పలేను).

'ఎవరి నీళ్లె'క్కువ అనే చర్చలోకి పోకుండా, రెండు ప్రాంతాలు కృష్ణ నీటిని పంచుకోక తప్పదని గుర్తించడం అవసరం. అయితే ఈ గుర్తింపు రెండు ప్రాంతాలలోని రాజకీయ నాయకులలోనే కాదు, మేధావులలోను లేదు. వై.ఎస్.రాజశేఖరరెడ్డి కాంగ్రెసు పార్టీకి రాష్ట్ర నాయకుడు కావచ్చునుగానీ, కృష్ణా నదీ జలాల గురించి కడప జిల్లా నాయకుడి లాగే మాట్లాడతాడు. తెలంగాణ సంగతి పక్కన పెట్టండి, అనంతపురం అవసరాలను కూడ లెక్కలోకి తీసుకోడు. 1980 ల మధ్య భాగం నుండి రాయలసీమ నాయకులూ మేధావులూ బచావత్ అవార్డు గురించీ కృష్ణానదీ జలాల గురించి రాసిన వ్యాసాలలో, పుస్తకాలలో నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ఊసు ప్రస్తావనంగా

ప్రత్యేక నివేదిక

# రగులుతున్న కుద్రేముఖ్ కొండలు

ఇరాన్‌లోని షా ప్రభుత్వం కుద్రేముఖ్ గనుల తవ్వకం ప్రాజెక్టుకు 650 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం చేసింది. కుద్రేముఖ్ కంపెనీలో షా వాటా 24 శాతం. ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోసి ఇరాన్‌లో కీలుబొమ్మ షా ప్రభుత్వాన్ని అమెరికా ఏర్పాటు చేసింది. అమెరికాకు చెందిన బహుళ జాతి సంస్థలు షాను అడ్డుపెట్టుకున్ని పరోక్షంగా ఈ 24 శాతం పెట్టుబడిని కుద్రేముఖ్‌లో పెట్టాయి. ఇరాన్‌లో అమెరికా బహుళజాతి సంస్థలు స్థాపించిన ఉక్కు పరిశ్రమలకు చౌకగా ఇనుప ఖనిజాన్ని సరఫరా చేయడానికి కుద్రేముఖ్ ప్రారంభించబడింది. ఆ పరిశ్రమలలో తయారైన ఉక్కుతో కార్లు, మోటార్ సైకిళ్ళు, బాంబులు, తుపాకులు ఎక్కువ ధరకు ఇండియాకే అమ్ముతున్నారు. తర్వాత జపాన్ సామ్రాజ్యవాదులు ఈ ఇనుప ఖనిజంతో అత్యధిక లాభాలను గడించారు.

"మైనింగ్ కంపెనీలను తరిమివేద్దాం. మన నీటి వనరులను రక్షించుకుందాం"

"గనుల తవ్వకాలను నిలిపి వేసి తుంగ, భద్ర నదులను కాపాడండి"

"కర్నాటక వీర పుత్రులమైన మేం తుంగ, భద్ర నదులను ఎండిపోనియ్యం".

"మా ప్రాణాలనైనా ధారబోసి మా నదులను కాపాడుకుంటాం"

"నదీ వనరులను కాపాడలేని ప్రభుత్వాలు డౌన్ డౌన్"

'బహుళ జాతి కంపెనీలను, వారి మద్దతుదారులను మన నేల నుంచి తన్నితరిమేద్దాం'

నేడు కర్నాటకలోని తుంగ, భద్ర, తుంగభద్ర నదులు ప్రవహించే ఎనిమిది నదీ ప్రాంత జిల్లాలలోని పల్లెలు, పట్టణాలు, నగరాలు ఇటువంటి నినాదాలతో మారుమోగిపోతున్నాయి.

"కుద్రేముఖ్ జాతీయ పార్క్ పథకాన్ని రద్దు చేయాలి"

"ఆది వాసీలను, రైతులను నిరాశ్రయులను చేసే విధానాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలు డౌన్ డౌన్."

"అడవి మీద హక్కు ఆదివాసులదే"

'మా హక్కులను హరించే ప్రభుత్వాలు డౌన్ డౌన్'

ఇవి కుద్రేముఖ్ పరిసర ప్రాంతాల్లో వున్న 5 తాలుకాల గ్రామాలలో, అడవులలో దద్దరిల్లుతున్న నినాదాలు.

**ప్రజా ఉద్యమాల ముట్టడిలో కుద్రేముఖ్ పర్వతసానువులు:**

30 సంవత్సరాల కాలపరిమితి ముగిసి 3 సంవత్సరాలు గడిచినా ఇంకా కొనసాగుతున్న ఇనుప ఖనిజ నిల్వల త్రవ్వకాలకు వ్యతిరేకంగా కుద్రేముఖ్‌లో ఒక ఉద్యమం నడుస్తోంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బహుళజాతి కంపెనీల వత్తిడికి తలవొగ్గి మరో 20 సంవత్సరాల పాటు ఇనుప ఖనిజం తవ్వకాలకు అనుమతిని పొడిగించాయి.

కుద్రేముఖ్ జాతీయ పార్క్ నిర్మాణానికి వ్యతిరేకంగా మరో పోరాటం కుద్రేముఖ్‌లో జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వం కుద్రేముఖ్ జాతీయ పార్క్ నిర్మాణం కోసం మూడోది, చివరిది అయిన నోటిఫికేషన్‌ను చట్టం ప్రకారం జారీ చేసింది. కుద్రేముఖ్ అడవులలో అనాదిగా నివశిస్తున్న 'గౌడ్లు', 'మేల్కుడియాస్' అనే రెండు ఆదివాసీ తెగలకు చెందిన 15 వేల మందిని, శతాబ్దాలుగా నివసిస్తున్న 10 వేలకు పైగా ఆదివాసేతర రైతాంగాన్ని కుద్రేముఖ్ జాతీయ పార్క్ నిర్మాణం

మాత్రమే కనిపిస్తుంది. తెలంగాణ వాసులు 'కృష్ణానది' అన్న ప్రయోగంలో తుంగభద్ర కూడ కలిసే ఉందనీ, రాయలసీమతో కృష్ణానది నీళ్ళు పంచుకోక తప్పదనీ గుర్తించడానికి సిద్ధంగా లేరు. కృష్ణ నీళ్ళు 'మా నీళ్ళు' అని భావిస్తారు. నిజానికి నదిలోకి నీరు వచ్చి చేరే పరిమాణాన్ని బట్టి నది నీటిని 'మానీళ్ళు', 'మీ నీళ్ళు' అని వర్గీకరించేటట్టయితే, కృష్ణానది నీళ్ళు ప్రధానంగా కర్నాటకవి-ఆంధ్రవీకావు, తెలంగాణావీ కావు, రాయల సీమవీ కావు. కృష్ణానది జన్మస్థలమైన శిమోగ జిల్లాలో సగటు వర్షపాతం 2500 మి.మీలు కాగా మహబూబాద్ నగర్‌లో 750 మిల్లిమీటర్లు. కర్నూలులో 630 మి.మీలు.

కానీ నది నీటిని ఆ విధంగా నాది, నీది అనడంలో అర్థం లేదు. ఒకచోట వర్షం పడడానికి అక్కడ నివసించేవారు చేసేదేమీలేదు. వర్షం ప్రకృతి సిద్ధంగా పడుతుంది. ఒక నది బేసిన్‌లో కురిసే వర్షం (నేలలో కలిసే నీటిని మినహాయించి) నదిలో వచ్చి కలుస్తుంది. అ బేసిన్ లోని ప్రాంతాలలో ఎక్కడ వర్షపాతం తక్కువయితే అక్కడ నదీ జలాలు ఎక్కువ ఇవ్వాలి. అంటే ప్రాజెక్టు నీళ్ల ప్రధానంగా వర్షాభావ ప్రాంతాలకు చెందాలి.

ఇప్పుడు దానికి పూర్తిగా భిన్నంగా జరుగుతున్నది. మన రాష్ట్రంలోని కృష్ణానది బేసిన్ లోని వర్షాభావ ప్రాంతాలు దేవరకొండ, కల్వకుర్తి, గద్వాల, ఆదోని, పత్తికొండ, ఉరవకొండ, రాయదుర్గం ఇత్యాదికాగా, కృష్ణానది నీళ్లు ఎక్కువగా వాడుకుంటున్నది వర్షపాతం సాపేక్షంగా సమృద్ధిగా ఉన్న కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు. ఈ అన్యాయాన్ని సవరించడానికి తెలంగాణ, రాయలసీమ వాసులు నడుము కట్టడం ప్రస్తుత చారిత్రక అవసరం. అది విడిచిపెట్టి వీరిద్దరూ ఒకరినొకరు నిందించుకోవడం, మేధావులు కూడ వారితో గొంతు కలపడం బాధాకరం. ❖